Regd No. N. 45 / M. 3813

విడిపత్రిక అణా ౧

(౦౩౦౦)

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను తా. ౫. ౧౯౪౫ స్వభాను జ్యేష్ఠ శు॥ ౨ (౮-౧౩౫౪ ఫ) గురువారము ● సంచిక ౯౦

చైనా యుద్ధములో చైనీయుల విజయములు

రష్యాలోనీయుందు పోరాటమున కైసన్నాహాలు

చైనా

చైనాలో [illegible]

రష్యా

[illegible]

ఆఫ్రికా, మధ్యప్రాచ్య ప్రదేశములు

[illegible]

హాంకాంగు

[illegible]

బర్మా

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

ఇతరములు

[illegible]

కాంగ్రెసు అభ్యర్థి— అఖండ విజయము

సత్యమూర్తి గారు చనిపోయినందున వారి స్థానములో ఢిల్లీ శాసనసభకు ఒక సభ్యుడు ఎన్నుకొనవలసియుండెను. మద్రాసునుండి జస్టిస్ పార్టీవారైన సుందరరావు నాయుడు అను నొక వ్యక్తి నిలబెట్టబడెను. కాంగ్రెసు పక్షాన సుప్రసిద్ధనాయకులగు గడ్డె రంగయ్యనాయుడుగారు నిలిచిరి. మద్రాసు పోలీసు శాఖలు జస్టిసు పార్టీ కారీపక్షముగ [illegible] చూపెను. అతని [illegible] సభలు చేయుచు కనుమరిగెను. కాంగ్రెసు పార్టీవారిని నీ పేరేమి? నీగోత్రమేమి? నీచరిత్ర పూర్వోత్తరాలేమి? అని ప్రశ్నలు వేసి [illegible] గెలుపు నమ్ముచుండెను. కాంగ్రెసు వారికి [illegible] వేసినవారికి [illegible] ద్వారము చూపిరి. ఈవిధముగా కొ. [illegible] కలాపము జరిగింది, [illegible] గమనించినారు. గురువారము వోట్లు పూర్తి అయ్యెను.

జస్టిసు పార్టీ మనిషికి ౧౫౦౦ వోట్లు

కాంగ్రెసు పార్టీవారైన

గడ్డె రంగయ్యనాయుడుగారికి [illegible] వోట్లు.

కాంగ్రెసు పార్టీ సభ్యునికే గెలుపయ్యెను.

కలకత్తా మెయిలు ప్రమాదము

౩౦ మంది మృతులు ౧౫౦ మందికి పైగ క్షతులు

[illegible] కలకత్తాకు పోవుచుండిన నెం. ౧ డౌను మెయిలు బండి [illegible] పోవునప్పుడు ఒక ప్రమాదము జరిగినది. [illegible] మంది మృతులు, ౧౫౦ మంది క్షతులు అని [illegible] బి. ఎ. ఏ. రైల్వే అధికారుల వల్ల తెలిసినది. ఇంతవరకు విచారణలో ప్రమాదము దుర్మార్గుల క్రియ వలన జరిగినదను సూచనలు లేవు.

[illegible]

అమెరికాలో [illegible]

[illegible]

"మహాసభ సమావేశము అందు, అంబోతున కాహ్వానము"

పై సమావేశము సిద్దిపేటలో జరిగించవని వింటిని. న్నాము దయచేసి తత్సమావేశ విషయములను విపులంగా తెలుప గలుగుదురా?

ఇట్లు, కె. వెంకటేశ్వర్లు.

సంయుక్త రాష్ట్రములో ముస్లింలీగు మంత్రివర్గ నిర్మాణ యత్నం

సంయుక్త రాష్ట్రములో ముస్లింలీగు నాయకుని ప్రధానిత్వమున మంత్రివర్గము నేర్పాటుచేయు విషయమై గవర్నరుగారికిని లీగునాయకుడగు ఖలీఖుజ్జమాఁ గారికిని రాయబారాలు సాగుచున్నవని శ్రీ ప్రేమకృష్ణ [illegible] జ్ఞాపకము తెలిపిన ప్రత్యేకవిలేఖరి తెలిపినాడు.

ఈ క్రొత్తమంత్రివర్గములు ఇతర కాంగ్రెసు రాష్ట్రములలో కూడ ఏర్పాటు చేయబడుచున్నవిగదా ఇవి గవర్నరులను [illegible] శ్రీ ప్రకాశము [illegible] ముస్లింలీగు మున్నగు కాంగ్రెసేతర పార్టీల ముఖ్యులు [illegible] గారి కార్యసమితిలో చేర్చుకొనబడుదురని ఢిల్లీలో అనుకొనుచున్నారట.

గ్వాలియరులో రాజకీయ ఖైదీల విడుదల

౧౯౪౨ ఆగస్టులో గ్వాలియరు సంస్థానమందు ప్రారంభించిన ఉద్యమమును గ్వాలియరు రాష్ట్ర సార్వజనిక సభయొక్క కేంద్రసమితివారు నిర్బంధమునుంచబడిన సభ్యులతో కూడ కార్యసమితి సభ్యుల సమావేశములో [illegible] ఈ ఉద్యమమువల్ల ఇప్పుడేర్పడిన పరిస్థితులను [illegible] గ్వాలియరు సంస్థాన ప్రభుత్వముద్వారా ఈ సమావేశము నేర్పాటు చేసియుండిరి.

ఇట్టి ఉద్యమమును [illegible] గ్వాలియరు ప్రభుత్వమువారు రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేయగలరు. ఇప్పుడు [illegible] విడుదల చేయుచున్నారు. (యు. ప్రె.)

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర జ్యేష్ఠ శు॥ ౭ గురువారము

మన ఆర్షశాఖ

హైదరాబాదుసంస్థానములో పురాతన శిల్పాలను పడిపోకుండా ఆనబట్టి, పాతదేవళ్లముల అతుకులు బెట్టి పాతమసీదులను గోరీలను మరమ్మతుచేసి, శాసనాలనుకాపాడి, బుద్ధి పుట్టినవాటిని అచ్చుగొట్టి చరిత్రకపరకారమగురీతిగా మనపురాతత్వం పెద్దలట్టి మంచి మంచిపనులు చేసి సుఁడెరిక దాఅనిమనం మనపిల్లలువారిసంతతి ఆనందించేదానికి ఒక శాఖను ఏర్పాటుచేసినారు. దాని పేరు మనమాటలలో ఆర్షశాఖ లేక పురాతత్వశాఖఅని అందుము. ఉర్దూలో దానిని ఆసారేఖదీమా అనియందురు. ఇంగ్లీషులో ఆర్కియాలాజికల్ శాఖఅని యందురు.

అన్నిశాఖలవలెనే ఈఆర్షశాఖ ఏడాదికో రెండేండ్లకో ఒకనివేదికను అచ్చువేయును. అన్నినివేదికలు స్వదేశీయులకు లభించునుకాని ఇదిమాత్రము లభింపదు! బయటిపత్రికలకు సక్రమముగా పంపుతారేమోకాని యింటిపత్రికల కెందుకు లేఅని అనుకొన్నారేమోకాని ఈనివేదికలలో ఒకముఖ్యమగు అంశమున్నది. వీటిలో మంచిమంచి పటాలుంబని. అందుచేతవీటి ధరఎక్కువగానుండును. ఇట్టినిలువగల పుస్తకాలను స్థానికపత్రికలకుపంపుట కష్టమేలగును అనియంటారేమో? అది సబబైనమాట. ఆ వేళఒక ముఖ్యకారణమైతే మేము మెచ్చుకొందుము. ఇకమాకు అవగింజంత ఆక్షేపణముకూడాఉండదు. మాపనుర్వసనుంతా వాపసుతీసుకొంటాము. వ్యయమును తగ్గించి ఆర్థికనష్టాలను రక్షించుకొన దలచినప్రభుత్వము పత్రికలకు రాయిటరు, ఏపీ.యు.పీ.ఓపి. అనే నాలుగు వార్తలసంస్థలకు ఉచితముగాఁదనుసప్లయి చేయుచున్నారు. ప్రపంచములో ఎక్కడ కూడా ఈపద్ధతిలేదని మేము ఏ దేండ్ల నాడు వ్రాసి ప్రాయశ్చిత్తము పెట్టుకొన్నది మాకున్నూ ప్రభుత్వపకటనశాఖ వారికిన్నీ తెలియును. మాకున్నూ పైవార్తలను తిరిగిమాగా పంపుచుండిరి. మావిమర్శతర్వాత వాటిని ఆపివేసిరి. ఈవార్తలకుకోసంటకుగాను ఇంచుమించు ౪౦,౦౦౦ రూ॥ ప్రభుత్వమువా రేటేట వ్యయముచేయుచున్నారు. దానిని ఎన్నడో ఆపివేయవలసి యుండెను రాయిటర్ ఏజీలుపొందే లాభాన్ని చూసి యూపీఏపీ అనేవారున్నూ వేంచేసిరి. ఇదివిషయాంతరం చెప్పబోయినదేమనగా ఆర్షనివేదికలు పత్రికలకు చాలాముఖ్యము. పటాలుభాగము లేకుండా విషయభాగమును వేరేఅగ్గువకాగితాలపై ముద్రించైనా పత్రికలకిచ్చుట అవసరము. దుబారావ్యయమును తగ్గించదలచిన పత్రికలకు నివేదికలంపుటను మానివేయుట పల్ల తగ్గదు. ఈనివేదికలు మనహైదరాబాదునగ్యార్జ్రి ప్రెస్సులో అచ్చుకావు. కలకత్తా బాప్టిస్టుప్రెస్సులో అచ్చగును. శ్లాకులున్నూ బయట సిద్ధమగును. కాగితాలున్నూ బయటివే. ఎవ్వరైనా నాకేమయిం దొరికితే వాటిని శోధించేవాడు బయటివాడే. ఏదైనాశాసనం చేయదలచిన దానినిచదివేవాడు బయటివాడే. ఈసంస్థానంలోని తెనుగుద్రావిడ శాసనాలను ఒక్కొక్కమారు ఇంగ్లండులో ఎపిగ్రాఫియా సేకరిత పండితులకు పంపుతారు. ఆ శ్వేతజ్ఞులు తీరికచదువు తొలియేనెలప్రతిఫలము స్వీకరించి నాలుగుముక్కలు వ్రాసిపంపుతారు. అది మనకు విన్నన్నా చెప్పనవేదంవలె ఉండును. ఇవన్నీ దుబారావ్యయాలే.

అయితే ఇంతకూ ఈగొడవచేసిన పనేమి. [illegible] అనగా [illegible] ద్వితీయాంధ్రమహాసభవారి క్రిందితీర్మానమును చేసిరి.

"ఆర్షశాఖ పరిశోధనకు ముఖ్యాధారమగు శాసనములు లిఖిత గ్రంథములు ఆంధ్రప్రాంతమందు విరివిగా నున్నను ప్రభుత్వమువారి ఆర్షశాఖవారిని సంగ్రహించి ప్రకటించుటలో తగినంతశ్రద్ధచూపుటలేదు......" అప్పటికిని పైలోపములు పూరింపబడలేదు. ఇంచుమించు ౧౦ శాసనాలు ఇటీవల ప్రకటించినారని వినుచున్నాము. అట్టిదో తెలియనందున అభిప్రాయమీయజాలము. అయినను ఇంచుమించు ౧౦౦౦శాసనాలు సులభముగాలభించు ఈరాష్ట్రములో ౧౦శాసనాలుఏమిలెక్క? తాళపత్రగ్రంథాలను రెండేండ్లక్రిందట కొన్నారని విన్నాము. ఇంకావాటిపట్టిక సిద్ధముకాలేదట! ఎన్నోశాసనాలు కట్టడములలోగోడలలో మూలుగుచున్నవి. వాటినన్నింటిని నగరానికి తెప్పించి ఒక ప్రత్యేకబంగళాలోనుంచుట అవసరము. [illegible] వాటిని ఉపయోగించవలెను. [illegible] ఇందు సంస్కారయోగ్యమగు విషయాలు చాలాకలవని యిప్పటికీ యీవిధిచి దయివేయుచున్నాము.

విశిష్టాద్వైత సిద్ధాంత ప్రచారకసభ.

నిజాంరాష్ట్ర శ్రీవైష్ణవసంఘమువారు, వరంగల్లు జిల్లాసంఘసభయందు —

[illegible] శ్రీమాన్ విద్వాన్ [illegible] రంగాచార్యులుగారు, శ్రీమాన్ విద్వాన్ తిరుమల [illegible] చార్యులుగారు వైదికధర్మములందుకల ఆవశ్యకతను గూర్చి సంక్షేపముగా నుపన్యసించిరి.

ఉపన్యాసము.

నిజాంరాష్ట్ర వైష్ణవసంఘపక్షమున ౮-అమ్జాదు గురువారము సాయంత్రము ౫౦. ఉలకు [illegible] బావిని రంగనాథాలయమున శ్రీమాన్ విద్వాన్ ఉపన్యాసరత్న [illegible] వెంకటాచార్యులుగారి యధ్యక్షతలో శ్రీమాన్ విద్వాన్ [illegible] కృష్ణమాచార్యులుగారు "మానవసేవయే మాధవసేవ" అను విషయమునుపన్యసించిరి.

ఇట్లు
కా. నరసింహాచార్యులు
కార్యదర్శి.

ఆంధ్రప్రాంతీయ హిందూసభ

హైదరాబాదు నగరములో [illegible] శనివారము [illegible] ఆహ్వానసంఘము [illegible] సమావేశము జరిగెను. శ్రీ జెల [illegible]

[illegible]

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ

సికింద్రాబాదు బ్రిటిషు అడ్మినిస్ట్రేషనుకు చేరిన బొల్లారం, అల్వాల, తిరుమలగిరి, సికింద్రాబాదు మొదలగుగ్రామములలో నివసించు ఆంధ్రులకు వారిహక్కులు వారికి వలయుసౌకర్యముల తీర్మానించి వారివృద్ధికి వలయుచున్నాను. మొన్న వలయునన్న సికింద్రాబాదు ప్రత్యేక జిల్లాగా పరిగణింపబడినగాని అట్టిఅవకాశము గలుగదు. కాన నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ స్థాయిసంఘము వారుగుర్తించి [illegible] సికింద్రాబాదు కంటోన్మెంటువారికి హైదరాబాదు జిల్లాలో సికింద్రాబాదు తాలూకాగానుంచిన సరియైనప్రాతినిధ్యము లభింపదనియు దానికొక ప్రత్యేక జిల్లాగానైన్న మహాసభ నియమావళిలో మార్పు అవసరమనియు సూచించుచున్నాను.

[illegible]

దేశములో అరెస్టులు, నిర్బంధములు

(అ.ప్రె. మరియు యు.ప్రె.)

కాన్పూరు, మేం౩౧

శివనారాయణ టాండన్ అను ప్రసిద్ధకాంగ్రెసువాది జబ్బుతోనున్న తన భార్యను చూడగల్గుటకై జారిల్లీ సెంట్రల్ జైలునుండి పోలీసు కాపలాలో వదలిపెట్టినారు.

ఆనందమోహనత్రిపాఠీ అను విద్యార్థి "క్రిమినల్ అమెండుమెంట్ యాక్టు" అను శాసనమననుసరించి అరెస్టుచేయబడెను.

రాయపూరు, జూన్౧

మధ్యరాష్ట్రమందు పూర్వము కాంగ్రెసుచే ఏర్పాటుచేయబడియుండిన మంత్రివర్గమందు ప్రధానమంత్రిగనుండిన రవిశంకరశుక్లగారి కుమారుడైన పండిత [illegible] [illegible]

[illegible]

స్త్రీ బాల హింస

ఆర్యసమాజములో చేరినందుకు దేహశుద్ధి.

(ఏ.పి.) [illegible], ౩-౬-౪౩

నిజాంరాష్ట్రస్థితి ఆంధ్రగ్రంథాలయసాహాయకులు సులుగంటి [illegible] గారి [illegible] దప్ప అనుయాయుడను [illegible] ఆర్యసమాజములో ముందు మంత్రిగాపనిచేసెరి. [illegible]

[illegible]

ఆలంపూరు తాలూకాలో పశువులకు అంటు జాడ్యములు

(స్వ. వి.)

సుభాను సం౹౹ర జ్యేష్ఠ శు౹౹౧౫

కలరా జాడ్యమువలె పశువులకు ఒక ప్రాణాంతకమైన అంటువ్యాధి ఆరంభించినది. నెత్తురు మాంసపుకండలు తేవలోపడి రెండుమూడు దినాలు బాధపడి పశువులు చచ్చుచున్నవి. గద్వాలసంస్థానమంతా ధ్వంసంచేసి, క్రమేణ యీ అంటుజాడ్యము మా ఆలంపూరు తాలుకా ప్రవేశించినది. పశువులు యీ వ్యాధికలిగిన గ్రామాలలో మందలు మందలుగా చచ్చుచున్నవి. పల్లెపాడు గ్రామంలో డెబ్బది పశువులు చచ్చినవి. చెన్నిపాడు కొర్విపాడు మానవపాడు గ్రామాలలో మందలు మందలుగా చచ్చినవి. చందూరు గ్రామములో ఈ వ్యాధిప్రవేశించి అయిదురోజులైనా కాలేదు, పశువులు చచ్చినవి.

పశువులధరలు మూడంతలు పెరిగిపోయినవి. వర్షకాలము సమీపించినది. విత్తనపు అదను. రైతుయొక్క కష్టములు వర్ణింపనలవికాదు. ప్రభుత్వపు సహాయం చాలా అవసరము. పశువుల డాక్టర్లు ఈయంటు జాడ్యము వ్యాపించకుండా నిరోధించవలెను.

నిజాంరాష్ట్ర ఆంధ్ర మహాసభ

ఓరుగల్లు పురసంఘ కార్యకారిణీవర్గ సమావేశము

(ఒ. వి.)

హనుమకొండ, తేది ౨౩

పురసంఘకార్యాలయమున ౮౹౹ ౨౭వ తేదీ సాయంత్రము ౧౦. ఒకి సర్వా రంగారావుగారి అధ్యక్షతన పైకార్యకారిణీవర్గ సమావేశము జరిగెను. ఈక్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడినవి.

పురసంఘకార్యస్థానమును పటికేటిగావర్షాంతి అయ్యభవనమందే యుంచునున్నను మహాసభ ౧౩౫౨ ఫ. రెండవవారములో పురసంఘవార్షికోత్సవను జరుపవలెనని ఈసభవారు అభిప్రాయపడుచున్నారు. తత్ప్రయత్నములారంభింప కార్యదర్శిగారు కోరబడుచున్నారు.

జాతీయోద్యమములో నాల్గుసార్లు కారాగార విముక్తి చెందినప్పటినుండి ఆంధ్రోద్యమములోను ఉత్సాహముతో పని చేయుచుండిన శ్రీ మద్ది జనార్దనముగారి అకాలమరణమునకు ఈసభవారు తమవిచారమును వెలిబుచ్చుచున్నారు.

ప్రస్తుతము మట్టెవాడ, హనుమకొండలలో పని జేయుచున్న చౌకధాన్యపు దుకాణములనుండి బీదజనులందరకు ధాన్యము సరిగా లభించుటలేదనియు గంటలకొలది నిరీక్షించి రిక్తహస్తములతో తిరిగి పోవలసి వచ్చుచున్నదనియు తెలియవచ్చుచున్నది గాన పురపాలక సంఘమునకు లోబడియున్న జనసంఖ్య బాహుళ్యముననుసరించి కనీసము పది (౧౦) దుకాణములైన స్థాపింపబడవలయునని ఈ సభవారు కోరుచున్నారు.

కావలెను:—

ఓరుగల్లు పురసంఘపక్షమున ఆంధ్రమహాసభ ప్రచారముచేయుటకు ఒక ప్రచారకుడు అవసరము. పదిహేనురూపాయీల వేతనమీయబడును. ఈపదవి స్వీకరించువారు వారమురోజులలో దరఖాస్తులు పంపుకోవలయును. ప్రచారకులు పదునెనిమిది ఏండ్లువయముండినవారును తెనుగు ఉర్దూ భాషలు తెలిసినవారునైయుండవలయును.

హయగ్రీవాచార్యులు,
కార్యదర్శి, ఖాదీభాండార్, హన్మకొండ.

వల్లభిపట్టె సంఘస్థాపన

(ఒ–వి) వల్లభి (ఖమ్మంమెట్టు తాలూకా) తేది ౨౯ వల్లభిగ్రామము పరిసరగ్రామాల యొక్కయు ప్రాథమిక సభ్యుల బహుజన అంగీకారమీద ... నానుసారము వల్లభిలో పట్టెసంఘము నెలకొల్పుట ... యింపబడి ఏకగ్రీవముగా ... ఈ ... కార్యనిర్వాహకులు నిర్ణయముగా ... ర్యనిర్వాహకవర్గము ... ఆ ... తీసికొనబడినవి.

౧. అధ్యక్షులు — అయితరాజు మం... గారు,
౨. ఉపాధ్యక్షులు — అయితరాజు జీ... ...
... రావుగారు,
3. కార్యదర్శి — అయితరాజు రామారావుగారు,
౪. సహాయకార్యదర్శి — ... రామనాథ...
౫. కోశాధ్యక్షులు — ... వెంకటసుబ్బయ్యగారు.

జె. వల్లభి

ఖమ్మంమెట్టు తాలూకా ఎన్నికలు

ఈతాలూకాలోనివగు వల్లభిగ్రామపరిసరమందున్న ఏనిమిది గ్రామములలో (౨౦౧౫) ప్రాథమిక సభ్యులు ఏర్పడిరి. ఈసభ్యులందరిలో నిశేష సంఖ్యాకులనుసరిస్తి అంగీకారప్రకటనప్రకారం వల్లభి గ్రామపట్టెకేంద్రముగా నిర్ణయించి పట్టెసంఘము ఏర్పాటుచేయబడినది. ఆనతికాలములో కాబున్న తాలూకాసంఘ మూలనెన్నికలలో పాల్గొనుటకు ఈపట్టెసంఘకార్యనిర్వాహకవర్గము వర్యూను ప్రాథమిక సభ్యులున్నూ సంకల్పముకొంది యున్నారు. కాని, జానకీపురములో నూతనవెన్నికలు జరుపుటకు తాలూకాకార్యకర్తలు నిర్ణయముచేసి కొనియున్నారని వినుచున్నాము.

అప్రదేశము తాలూకాకు పూర్వుకొనన ఉండును. తవెలెరపట్టెసంఘములకు అందుబాటులో లేకుండుటవల్ల ప్రాథమికసభ్యులు పాల్గొను నవకాశముండదు కావున ఖమ్మంగాని నాగులవంచగాని ఏర్పాటుచేసినచో చాలామంది పాల్గొనగలమని ప్రార్థించుచున్నాము.

ఇట్లు,
అయితరాజు రామారావు,
కార్యదర్శి.

నక్షత్రములు

ఆచార్య శ్రీ రావాడ సత్యనారాయణగారు ఎం.ఏ. ఆనర్సు (అంధ్ర)

[ఇది హైదరాబాదు రేడియోనుండి [illegible] తేదిన ప్రొ. రా. సత్యనారాయణగారిచే ఉపన్యసించబడిన విషయము. దీనిని ముద్రించుటకిచ్చిన హైదరాబాదు రేడియోశాఖ వారికి కృతజ్ఞులము గో. ప. సం.]

[illegible] సూర్యుడు అస్తమించగానే ఆకాశంలో చుక్కలు మొలిచినట్లు కన్పిస్తవి. వాస్తవంగా పగలుకూడా అవి అక్కడే ఉంటాయి; అయితే సూర్యుని వెలుగులో కనిపించవు. ఈ ఏడు కాలములో [illegible] మినుకుమినుకుమంటున్న చుక్కలు, ధ్రువుడు, రాత్రి [illegible] సరిగా [illegible] ప్రకాశవంతమైన చుక్క బృహస్పతి. ఆకాశంలో నిలిచిన చుక్కలు [illegible] కొంతమార్పు కనిపిస్తుంది. [illegible] ఆ గ్రహాలు [illegible] బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని. ఇవి తప్ప మిగిలిన వన్నీ నక్షత్రాలే. నక్షత్రాలు సూర్యునివలెనే స్వయంప్రకాశాలు. గ్రహములు [illegible] సూర్యుని చుట్టూ తిరుగుతుంటాయి. నక్షత్రాలు స్థిరంగా ఉంటాయి. [illegible]

కోటిసంవత్సరాలు ఉంటుంది. ఆరుంధతీనక్షత్రాన్ని [illegible] నక్షత్రాన్ని, దాని పక్కనున్నదానికి [illegible] సంబంధం లేనట్టే కాని ఏవిధమైన సూక్ష్మమైన బంధంకూడా లేదు. [illegible] కోట్లకోట్ల [illegible] మైళ్ళ దూరంలో ఉన్నా [illegible] ఒక దానికి రెండవదానికీ దగ్గరిసంబంధముండి ఒకదానిచుట్టు ఒకటి తిరుగుతుంటవి. [illegible] సంవత్సరంలో [illegible] కనిపెట్టినారు. ఇటువంటి జంటసత్రమొకటి మహానక్షత్రముచుట్టు తిరుగుతుంది.

ఆకాశంలో కోట్లకోట్ల నక్షత్రాలున్నమాట నిజమేకాని అనిమూలదర్శినిలోనే కనిపిస్తాయి. సాధారణంగా కంటికి కనబడే వేలకొలది నక్షత్రాలు ఒకేచోట కనిపించవు. నక్షత్రాలు స్థిరంగా ఒకేచోటుకూడా ఉండవు. [illegible] Edmund Hallay కనిపెట్టెను. నక్షత్రాలు కూడా [illegible] వలెనే [illegible] ప్రయాణం చేస్తాయి కాని అవి [illegible] ఉండటంవల్ల మార్పు మనకు కనిపించదు. [illegible] నక్షత్రాలు స్థిరంగా ఉంటవి. [illegible] నక్షత్రాలు మార్పుచెందుతవి. ధ్రువనక్షత్రంకూడా స్థిరంగా ఒకేచోట ఉండదు. దాని ప్రకాశంకూడా ఎప్పుడూ ఒక్కటిగా ఉంటుంది.

నక్షత్రాలనుగురించి ఏమి తెలుసుకోదల్చినా మనకు దానినుండివచ్చే కాంతి ఒక్కటే ఆధారము. ఆకాంతి ఎంతవస్తుంది, ఎక్కువా తక్కువా అను విషయం దూరదర్శకయంత్రంతో కనిపెట్టుతారు. దీనినిబట్టి ఆనక్షత్రముయొక్క ఉష్ణపరిమాణము (Temperature) కనుక్కోవచ్చు. కాంతి ఏయేకంటితో ఆరోపే [illegible] తెలియాలంటే దానిని వర్ణవిశ్లేషణాసూచి (spectroscope)లో చూడాలి. అప్పుడు వివిధవర్ణాలకాంతులు వేరువేరుగా మనకు కనిపిస్తాయి. కొన్ని ప్రత్యేకంగా పరిశీలించి నక్షత్రంలో ఏయే మూలద్రవ్యాలున్నవో ఏయేసంయుక్త పదార్థాలున్నాయో కనుక్కోవచ్చు. [illegible] మన వైపుకొస్తుందా, మనకు దూరంగాపోతుందా, అది ఎంతవేగముగా ప్రయాణంచేస్తుంది అనేవిషయం కూడా కనుక్కోవచ్చు.

[illegible] చాటు సూక్ష్మదర్శినిలో ఇవి, చాలాదూరంగా ఉండటంబట్టి చిన్నవిగాను, దగ్గరదగ్గరగాను మనకు కనిపిస్తున్నవి. [illegible] చుక్కలు సమూహమని తెలుస్తుంది. మనసూర్యుడున్నూ ఈపాలబాటకు చెందినవాడే. ఇటువంటివి ఒక గాలక్సీ అనబడతాయి. ఇటువంటివి విశ్వంలో లక్షలకొలది ఉన్నాయి. ఇంకా మన గాలక్సీలో ఎంత తక్కువగా అంచనావేసినా 3000 కోట్ల నక్షత్రాలున్నాయి. ప్రపంచములో మనుష్యుల మొత్తంసంఖ్య 200 కోట్లు. అనగా ఒక్క మనగాలక్సీని పంచుకున్నా సూర్యునివంటివి మనందరికీ చెరిరెండునక్షత్రాలు వస్తాయి. ఈ కోట్లకొలది నక్షత్రాలలో సూర్యుడు సాధారణమైనవాడు. గొప్పతనం లేనినక్షత్రం మనసూర్యుడు. ఈసూర్యునిచుట్టు తిరుగుచున్న [illegible] గ్రహాలలో [illegible] ఏమియు ఘనతలేని ఒక్క గ్రహం మననివసించు భూమి. ఈ భూమండలములో కూడా [illegible] [illegible] గురించే.

సింధురాష్ట్రములో సైనికశాసనము తొలగింపు

సింధురాష్ట్రములో హుర్లను [illegible] ... [illegible]

జిన్నా గారికి వ్యతిరేకముగ ముస్లింలీగున భిన్న వాదము

[illegible] కార్పొరేషనులో సింధురాష్ట్రపు ముస్లింలీగువారు [illegible] ... [illegible]

చర్చిల్

ఇంగ్లాండు ప్రధానామాత్యులైన చర్చిల్ గారు [illegible] ... [illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా 8 హాలి రూపాయలు
ఆరునెలలకు „ 3-00-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి డాలర్లు
విడి ప్రతిక 0-1-6
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No101 Published on every Monday and Thursday Hyderabad Dn 10 6—1943

ఆర్జెంటైనాలో సైన్యపు తిరుగుబాటు

ఇపుడున్న ప్రభుత్వపు పలాయనము

దక్షిణఅమెరికాలోని ఆర్జెంటైనా రాజ్యములో యుద్ధమంత్రియగు జెనరల్ రామిరెజుగారి నాయకత్వమున సేనలుకొన్ని తిరుగుబాటుచేసి రాజధానియగు బ్యూనోస్ ఐర్సులో ప్లోర్సుస్క్వేరులో జూన్ 4వ తేది పగలు 11 గం.లకు ఎట్టిపోరాటముగాని చేయవలసిన అవసరములేకయే చేరిరి. ఈతిరుగుబాటుదారులు పోలీసు ప్రధాన కార్యాలయమును ఆక్రమించిరి. ఈతిరుగుబాటు సేనలు ఆర్జెంటైనా అధ్యక్షునికి తనవిధానమును మార్చుకొనవలెనని అధ్యక్షునికి ఒక అంత్యసందేశము నిచ్చిరి దానికి [illegible] గంటలగడువిచ్చిరి. అధ్యక్షుడు ఆకోరికను నిరాకరించెను. జూన్ 4వ తేదిన రామిరెజుగారు ప్రభుత్వ భవనములో "ప్రజాస్వామిక వ్యవస్థ చిరకాలముపర్ధిల్లుగాక! స్వాతంత్ర్యము చిరకాలము వర్ధిల్లుగాక" అను కేకలమధ్య ప్రవేశించిరి. తిరుగుబాటు సేనలు ఇప్పటి ప్రభుత్వము రాజీనామానిచ్చి క్రొత్త ప్రభుత్వమునకొరకై ఎన్నికలు జరుగవలెనని కోరుచున్నారు. అలెక్స్ నైన్వర్ అనునోట తిరుగుబాటు సేనలకును ప్రభుత్వసేనలకును పోరాటము జరిగెను. విమాన దళము తిరుగుబాటు పక్షమునచేరి పోరాటములో పాల్గొనలేదు. నౌకాదళము పోరాటములో పాల్గొనలేదు. కాని ప్రధానసేనానియగు రీయర్ అడ్మిరల్ మారియాన్ జాన్ గారును అడ్మిరల్ యన్రిక్ గార్సి యాగారును జనరల్ రామిరెజ్ గారికే సేనకలమునందుందురని ప్రకటించినారు. ఈరామిరెజ్ గారు తిరుగుబాటు పక్షము.

అధ్యక్షుడు కాష్టిలో గారును పారిపోయి ఒక నౌకలో దాగుకొన్నారు. వారివెంట కొందరు మంత్రులుకూడ పోయియున్నారు. అనౌకనుండి వారు ఆర్జెంటైనా ప్రజలకు బ్రాడుకాస్టు ఉపన్యాసముచేయుచు ప్రభుత్వ ఆర్జెంటైనాలోని అధికారులకును, పోలీసులకును తిరుగుబాటునణచుటలో సహాయమును చేయవలసినదని విజ్ఞప్తిచేసినారు. ఆర్జెంటైనా రాజ్యములోనిదేయగు మాంటివిడియో లోని బ్రిటిషు ప్రభుత్వప్రతినిధి కార్యాలయములో విచారించగా తిరుగుబాటు విజయవంతముగా జరిగినదనిరి.

జూన్ 4వ తేదినాటికి అధ్యక్షుడు కాష్టిలో గారును, వారి మంత్రివర్గమును రాజీనామానిచ్చెను. తిరుగుబాటుదారుల నాయకుడగు జనరల్ రాసన్, జనరల్ రామిరెజ్, రియర్ అడ్మిరల్ సూవెనోగాలు మువ్వురును క్రొత్తతాత్కాలిక ప్రభుత్వముగఏర్పడి పరిపాలనసాగించుచున్నారు.

క్రొత్తప్రభుత్వమువారు చేసిన ఒకప్రకటనలో తాము అమెరికాయందైన ఐకమత్యమునకు వాగ్దానములను పాటించెదమనినారు. అనగా దక్షిణ అమెరికాఖండములోని దేశములన్నియును మిత్రపక్షములవారితో మైత్రిని తెగతెంపులు చేసికొనవలసినదట్లు.

బట్టల ధరలు పెరుగుటకు కారణము

మితిమీరిన ఎగుమతులే

భారతదేశమందలి వస్త్రపరిశ్రమల ప్రతినిధులు జూనుగనతేదిన బొంబాయినగరములో మిల్లుయజమానులసంఘముయొక్క గదులలో సమావేశమై ఆలోచించి ఒకప్రకటన చేసినారు. అందులో ఇట్లున్నది:—

"1942 సెప్టెంబరులోనే వస్త్రపరిశ్రమల యజమానులు వస్త్రము లెక్కువగా ఈదేశములో వారలకు ఉపయోగించుటక్కై, నానాటికి మిక్కిలి హెచ్చుచున్న ఎగుమతులను నిషేధించవలెనని కోరియుండిరి. అదిమొదలుకొని ఎన్నిమారులు జ్ఞాపకముచేసినను, ఎగుమతులను తగ్గించవలెనని ఎన్నిమారులుకోరినను, ఇండియా ప్రభుత్వమువారు ఎట్టి చర్యనుగాని తీసికొనకపోవుటయేగాక 100 కోట్ల గజాలబట్ట ఎగుమతిని జరుగనిచ్చిరి. యుద్ధమునకు ముందు బర్మామునవతి 100కోట్లగజాల బట్టమాత్రమే ఎగుమతిచేయబడియుండెను.

భారతదేశపు మిల్లులయజమానులకు గలయుద్దేశమును ఆమోదించుటయేగాక, వారలునిర్ణయించుకొనియున్న నిర్మాణసూచనలను ప్రభుత్వము వారు అవలంబించినచో బట్టలధరలు, నూలుధరలు తగ్గగలవు. అందువల్ల మిల్లుయజమానులు ఇండియా ప్రభుత్వము వారివన్నిలనుసరించి చేయువారలు గా నుండవలెనని కోరుటలేదు. ఎందుకనగా, పన్నువిధించదగిన లాభములలో అయిదింట నాలుగు పాళ్లు ప్రభుత్వమువారికి సమర్పించుకొనవలసి యున్నది."

డాక్టర్ ఖారేగారికి అల్లరి కేకలగౌరవం

డాక్టర్ యన్.బి. ఖారేగారు వైస్రాయిగారి కార్యనిర్వాహకసభలో సభ్యస్థానమును అంగీకరించిన తర్వాత మొదటిబహిరంగోపన్యాసమును క్రొత్తఢిల్లీలో మేనెల 28వ తేదిన దివాన్ హాలులో వి.డి. సావర్కరుగారి జన్మదినోత్సవసందర్భమున అధ్యక్షతవహించినప్పుడు చేసిరి. సభలో ఏమియు అల్లరిజరుగలేదు. కాని సభముగించబోవునప్పుడు డాక్టర్ ఖారేగారు కరతాళధ్వనులు చప్పట్లు లేవగా సభలో గాంధీటోపీలనుధరించి యుండినవారలలో చాల మంది లేచి వెళ్లిపోయిరి. తర్వాత ఖారేగారు తమ సతీమణితోకూడ కారెక్కబోవుచుండగా "డాక్టర్ ఖారేముర్దాబాద్" "వైస్రాయికార్యనిర్వాహకసభ్యత్వమును వదలిపెట్టుము"అనుకేకలను కొందరు కారువద్దనుండి కారువెళ్లిపోవునంతవరకు చేసిరి.

తిండిలేక లక్షమంది మరణము

ఇప్పుడు జర్మనులవశములోనుండు గ్రీసులో ఏథెన్సునగరమందు ఒకలక్షమంది తిండిలేకమరణించినట్లు ప్రవాసితమైయున్న గ్రీసుప్రభుత్వపు ప్రముఖవ్యవహారాల మంత్రియగు అక్కడిమైకాలో పౌలోస్ గారు చెప్పినారు. గతసంవత్సరమునందినమొక్క టింటికే 2000మంది ఈవిధముగ మరణించియుండిరి.

హైదరాబాదు కాంగ్రెసు ఖైదీల విడుదల.

హైదరాబాదు జూన్ 8

హైదరాబాదు సెంట్రల్ జైలునుండి గతనెలలో 11 గురు కాంగ్రెసువారలు విడుదలచేయబడినారు. (యు. ప్రె.)

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.